# ఉద్దేశము కలిగియుండుట

సంఘ నాయకులకు అవసరమైయున్న సమాచారం అందించే నైపుణ్యాల్లో అన్నిటికంటే ఎక్కువ కావలసినది ఉద్దేశాన్ని కలిగించడమై యుండవచ్చు. ఈ క్రింది పరిస్థితిని ఆలోచించు. వారు వారి కటుంబాలు ఒకేసారి హాజరైయుంటే సంపూర్ణంగా నింపబడే బిల్డింగు యిప్పుడు సగం వరకు మాత్రమే నిండింది. ఉండవలసిన దానిలో కేవలం ఒక భాగం మాత్రమే కానుకలు పోగౌతున్నాయి; జనులు యువ రాజుల్లా జీవిస్తూ, దరిద్రులులా యిస్తున్నారు. కొద్దిమంది విజిటర్స్ హాజరయ్యారు. క్రైస్తవులు వారిని ఆహ్వానించితే, వచ్చి వాక్యాన్ని అంగీకరించే తీరులో సమాజంలోని జనం ఉన్నట్టు నాయకులు నమ్ముతున్నారు. దీనికి పైగా, ఈ ఆదివారం ఉదయం వచ్చినవారు అక్కడికి ఎందుకు వచ్చామా అన్నట్టు బాధపడుతున్నారు. వారు సంతోషంగాలేనట్టు లేక నిద్రపోతున్నట్టు లేక ఆ రెండు మేళవింపబడినట్టు కన్పిస్తున్నారు; తమకు సన్నిహితంగా ఉన్న స్నేహితులకే "హలో" అని చెప్పారుగాని, వచ్చిన విజిటర్స్‌తో ఒక్క మాటకూడా చెప్పలేదు. వారు పాడితే, గుసగుసల స్వరంతో పాడారు; ప్రసంగ సమయంలో తూగారు, చివరి "ఆమెన్" చెప్పిన తరువాత 100-మీటర్ల పరుగు పందెంలో ప్రవేశించిన వారిలా బయటికి పరుగెత్తారు. వారిలో మూడింటికి రెండు వంతులు ఆదివారపు సాయంత్రపు ఆరాధనకు రారని పెద్దలకు తెలుసు. అంతటికంటే మరి ఘోరమైనది, వారిలో ఎక్కువ మంది క్రైస్తవులుగా జీవించరని పెద్దలు ఎరుగుదురు. సోమవారం నుండి శనివారం వరకు లోకపు ప్రజలకు వీరికి ఏ వ్యత్యాసం లేకుండానే జీవిస్తున్నారు.

కొన్నిసార్లు సంఘ నాయకులు ఈలాటి పరిస్థితికి సమస్యను గూర్చి మాట్లాడడం జూస్తారు. సభ్యులకు సమర్పణ లేదంటూ ప్రతి వారం గంటలు తరబడి ఫిర్యాదు చేస్తూ ఉంటారు. వారు నిరాశచేత గడ్డకట్టి పోవచ్చు, సభ్యుల యొక్క అవిశ్వాస్యత చేత తిరిగి ఏమి ప్లాను చేయాలోకూడా తెలియని అయోమయపు స్థితిలోనికి దిగ జారవచ్చు కూడా.

కొన్నిసార్లు సంఘ నాయకులు సమస్యనే మాట్లాడుతూ ఉండవచ్చు. ప్రసంగ వేదిక నుండి పెద్దలు, సువార్తికులు, యింకా యితరులు కొంతమంది వారిలో కొందరు భక్తిగల క్రైస్తవులున్నా, అందరిని ఒకే గాటకట్టి విచక్షణలేకుండ, ఎల్లప్పుడు ఒకే విధంగా, హృదయ పూర్వకంగా సేవించలేనందుకు దంచుతూ ఉన్నారు. దానికి వచ్చే ఫలితం విశ్వాస్యత అధికారం కాకపోవచ్చు.

దీనికి మేలైన మార్గం ఏదైనా ఉందా? సంఘ సభ్యులు నులివెచ్చనగా ఉంటే సంఘ

నాయకులు ఏమి చేయాలి? దేవుని స్వాస్థ్యం మీద "ప్రభులై"నట్టు ప్రవర్తించకుండ సభ్యులచేత ఏమైనా చేయించాలనుకున్నట్టయితే పెద్దలకున్న మరో మార్గం వారికి ఉద్దేశం కలిగించడమే.

## ఉద్దేశం కలిగించవలసిన అవసరమేమి?

క్రైస్తవులు దేవుని చిత్తమును జరిగించుతూ, ఆయనకు నమ్మకంగా ఉండవలసిన అవసరముంది. లేఖనాలు ఏమి బోధిస్తున్నాయో నాయకులు సూచించినట్లయితే, క్రైస్తవులు సరియైన దాన్ని జరిగించడానికి అది చాలదా?

ఒకవేళ అది సరిపోవచ్చు, కాని అది ఎల్లప్పుడూ కాదు. కేవలం క్రైస్తవుడుగా మారినంత మాత్రాన ఒకడు పరిపూర్ణుడు కాలేడు లేదా శోధనలకు అతీతుడు కాలేడు. బలమైన శిష్యులు సహితం బలమైన శోధనలకు విరోధంగా యింకా పోరాడవలసి యుంటుంది (రోమా 7; 1 కొరింథీ. 9:27). తామేమి చేయవలసియుందో అనేకమంది క్రైస్తవులకు తెలుసు, అయితే దాన్ని చేయనే చేయరు. గనుక ఉద్దేశం కలిగించడం అవసరం. పత్యం ఉండవలసిన వ్యక్తి పత్యం చేసేలా ఉద్దేశం కలిగింపబడవలసి యుంటాడు, నులివెచ్చగానున్న క్రైస్తవుడు సమర్పణతో కూడిన జీవితం జీవించాలంటే, అతనికి అలా ఉద్దేశం కలిగించాలి.

## ఉద్దేశం కలిగించడం అనేదానికి అర్థం

ఇతరులకు ఉద్దేశం కలిగించడం సాధ్యమా? ఒక లెక్చరర్‌షిప్‌లో "దాసుని నాయకత్వాన్ని" గూర్చి ఒక సహోదరుడు మాట్లాడుతూ, యితరులకు ఉద్దేశం కలిగించడం సాధ్యం కాదు, ఉద్దేశం కలిగించడం అనేది లోపలనుండి వస్తుంది అని అన్నాడు.

ఆ సహోదరుని వద్ద తప్పక ఒక పాయింటు ఉంది. పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికి చాలా మంది గొప్ప కార్యాలను సాధించిన వారున్నారు; మరికొందరయితే, ఎన్ని వనరులు కుదర్చబడినా, తప్పిపోయిన వారుకూడా ఉన్నారు. అయినప్పటికిని, ఇతరులకు ఉద్దేశం కలిగించలేము అనేదానిలో ఉద్దేశం కలిగించడమనే దానికి సంకుచితమైన నిర్వచనం ఉంది. ఉద్దేశం కలిగించడాన్ని గూర్చి వ్రాసిన పుస్తకాలన్నింటిలో, చేసిన ఉపన్యాసలన్నిటిలోను ఇతరులకు ఉద్దేశం కలిగించడానికి ఒక వ్యక్తి తన పాత్రను ఉపయోగింపవచ్చు, లేదా ఏదో ఒకదాన్ని సాధించేలా యితరులయందు ఉద్దేశం పుట్టేలా సహాయపడవచ్చు. అయితే వారు దాన్ని సాధిస్తారా లేదా అనేది వారిమీద ఆధారపడి యుంటుంది.

ఇతరులకు బుద్ధి పుట్టించడంలో మనం ఏమి చేయగలుగుతాము? మనం యితరులకు బుద్ధిపుట్టించలేకపోయినా, తమంతటతమకే బుద్ధి పుట్టి అది వికసించి, పెరిగేలా తగిన వాతావరణాన్ని మనం కలిగించ వచ్చునని ఆ సహోదరుడే అన్నాడు. ఈ పాఠంలో మన అక్కర అదే. సంఘ సభ్యులు ఏమి చేయాలో దాన్ని చేయడానికి అనుకూలమైన పరిస్థితులను కలిగించడంలో సంఘ నాయకులు చేయగలిగిందేమి?

## ఉద్దేశాన్ని కలిగించే పద్ధతి

నాయకులు సంఘానికి ఎలా ఉద్దేశం కలిగించగలరు? James Means అనే వ్యక్తి

సేవకులు ఉపయోగించే నాయకత్వాన్ని గూర్చి వ్రాస్తూ, “బుద్ధిని పుట్టించే అయోగ్యమైన చిట్కాలు;”[1] ఆ మీదట “ఉద్దేశాన్ని కలిగించే యోగ్యమైన చిట్కాలు”[2] అంటూ, ఈ క్రింది వాటిని చర్చించాడు: (1) ప్రోత్సహించుతూ ఉద్దేశాన్ని కలిగించడం, (2) మంచి పరిచర్య ద్వారా ఉద్దేశాన్ని కలిగించడం (నాయకులు ప్రార్థనలో కాలం గడిపి వాక్య పరిచర్యను జరిగించడం), (3) బాధ్యతను అప్పగించడం ద్వారా ఉద్దేశాన్ని కలిగించడం. Means చెప్పిందేమంటే,

> తమకు వర్తించే నిర్ణయాలు తీసికొనడంలో జనులను దింపడం నైతికంగా రైటు. ఆ విధానంలోనుండి వారు మినాయించబడినప్పుడు సరిగా జనులకు బుద్ధిపుట్టించడం అరుదౌతుంది. సామూహికంగా ఆలోచించి, తమ తలాంతులను, బలములను ఒక చోట కూర్చినప్పుడు యోగ్యమైన ఉద్దేశాలను సాధించడానికి వారికి బుద్ధిపుడుతుందని మంచి నాయకులకు తెలుసు.[3]

అతని కామెంట్స్ సహాయకరమైనవే. దానికి తోడు, సంఘ సభ్యులకు ఉద్దేశం కలిగించడానికి నాయకులు అనుసరించవలసిన ఆరు నిర్దిష్టమైన మెట్లు మనం చెప్పుకొందాం.

## పరిస్థితిని విడమర్చిచూడడం

సంఘ నాయకులు నిర్దిష్టమైన సభ్యులను గూర్చి ఆలోచించాలి. పోయిన సంవత్సరం నలుగురు సభ్యులు పడిపోయారు! అనేది కాదు సమస్య, కాని జార్జి, మార్టిన్, జానీ, మేరీ, శాలి, పాలి అనేవారు గత సంవత్సరంలో పడిపోయారు! “నెలకొక సారి యింతమంది మాత్రమే ఎందుకు వస్తారు?” అనేది కాదు ప్రశ్న! కాని, “హరీ మాత్రమే నెలకొకసారి వస్తాడెందుకు?” అనేదే ప్రశ్న. అలాటి ప్రశ్నలు సంఘ నాయకులు తమకు తామే వేసికొనే వరకు, వారు నిజంగా మందకు “కాపరులుగా” పని చేయనేరరు, పైగా అవిశ్వాస్యత అనే సమస్యను పరిష్కరించడానికి వారికి ఎక్కువ నిరీక్షణ ఉండదు.

శ్రోతల సముదాయం ఎటువంటిదో ఎరుగకుండ ప్రసంగించే వ్యక్తి వారిని ప్రేమతో వెంటాడలేడు: ఆ ప్రజలు ఎవరు? వారి పరిస్థితులు ఎలాటివి? వారిని కదిలించేదేమి? అలాగే, సరియైనదేదో దాన్ని సభ్యులచేత మార్పు చేందే ఉద్దేశం కలిగించగలమని నిరీక్షించకముందు, సభ్యులు వాస్తవంగా ఎక్కడున్నారు, వారక్కడ ఎందుకున్నారు, వారు దేన్ని లక్ష్యపెడుతున్నారు అనే సంగతులను తెలిసికోవలసియుంటారు.

## సరియైన మాదిరిని నిలపడం

మంచి మాదిరిని నిలిపే నాయకులు అనుసరించేవారికి సదుద్దేశం కలిగించవచ్చు. వెంటాడేటట్లు చేయడమనేది, కనీసం కొంతమట్టుకైనా, ప్రసంగియొక్క నైతిక విన్నపం మీద ఆధారపడి యుంటుంది. 1 పేతురు 5:3 ప్రకారం, పెద్దలు “మందకు మాదిరులుగా” ఉండాలి. మంద ఏమి చేయాలని నాయకులు కోరినా, అలాగు తామే మొదటిగా ఉండడానికి జరిగించడానికిని ప్రయాసపడాలని అది తెలుపుతుంది.

వారు అన్నివేళలా పరిపూర్ణమైన మాదిరిని చూపలేరనుకో. వారు కొన్ని సార్లు జారిపోతారు,

పడతారు. అయినా, వారు తప్పిపోవడంలో సహితం, మంది మాదిరినే వారు యివ్వగలరు. పడిపోయినప్పుడు, క్రైస్తవులు ఎలా (లేవాలో) బదులివ్వాలో నాయకులు ప్రదర్శిస్తారు – అంటే, ఎలా క్షమాపణకొరకు వెదకుతూ, ప్రభువును సేవించడానికి వారి ప్రయాసలు ఎలా పునరుత్థరింపబడాలో వారు చూపుతారు.

## ప్రోత్సాహకరమైన పరిసరాన్ని ప్రసాదించడం

సంఘంలో సభ్యులు హృదయ పూర్వకంగా సేవ చేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని నాయకులు సిద్ధం చేయగలరు. మంచిగా నీరు పోయడం వలన పుష్పాలు వికసిస్తాయి. శ్రద్ధగా పెంచే తోటల్లో కూరగాయలు బాగా పెరుగుతాయి. అలాగే, ఎక్కడ "నిరాశజనకమైన మాట అరుదుగా వినిపిస్తుందో," ప్రోత్సాహకరమైన ఆ సంఘ వాతావరణంలో ప్రజలు జీవిస్తున్నప్పుడు, వారు తమ శక్తి మేరకు పని చేసే వీలుంటుంది.

ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని కలిగించేది ఏది? ఎంతవరకు సాధ్యమౌతుందో అంతవరకు అనుకూలంగా బోధించడం, బహిరంగంగా సమాచారం అందించడం అవసరం. సభ్యులను ప్రోత్సహించే పాయింటు సంఘ నాయకులు చూపాలి (1 థెస్స. 5:11, 14; హెబ్రీ. 3:13). వారు విలువైన వారైయున్నట్టు సభ్యులకు తెలిసేలా కూడా నాయకులు చూడాలి; వారు చేసిన పనికి వారిని పొగడాలి; వారి సలహాలను, వారి ఆలోచనలను వెదకుతూ ఉండాలి; వారు మనుష్యులనే ఆసక్తిని నాయకులు చూపాలి (కాని కేవలం "వస్తువులవలె" వారిని చూడకూడదు). సంఘం కూడే భౌతిక వాతావరణం ఎంత రమ్యంగా కన్పించేలా చేయగలిగితే అంత మంచిగా ఉంచునట్లు ప్రయత్నించాలి. అలాటిది ఆరాధనా కార్యక్రమాలను, బైబిలు తరగతులను మంచిగా జరుపుకొనడానికి సహాయపడతాయి, ప్రోత్సాహకరంగా ఉంటాయి.

## సంఘము ఉపదేశం పొందేలా చూడడం

సంఘము సరిగా ఉపదేశించబడేలా సంఘ నాయకులు శ్రద్ధ వహించాలి. శ్రేష్ఠంగా ఎరిగేవరకు జనులు శ్రేష్ఠమైన దానిని జరిగించలేరు. తాము చేయవలసిందేదో జనులు ఎల్లవేళ్లలా చేయడానికి గ్యారంటీ కేవలం ఉపదేశమే యివ్వలేదు. కాని క్రైస్తవులు ఏమి చేయాలో దాన్ని బోధించడంలో తప్పిపోవడం, వారు అలా చేయరనే దాన్ని గ్యారంటీ యిస్తుంది. క్రొత్త నిబంధనలోని ఎక్కువ భాగం క్రైస్తవులు ఎలా జీవించాలో చెప్పడానికే వ్రాయబడింది. పౌలు బోధించిన "హిత బోధనే" మనము బోధించి, యితరులకు కూడా అలాగే బోధించేలా అర్థించినట్లయితే, క్రైస్తవ జీవిత విధానాన్ని మరియు సంఘంలో ప్రవేశించే విధానాన్ని సహితం మనము ఉపదేశించవలసి యుంటుంది.

## గ్రహించడానికిని సేవకు ఆటంకాలు తొలగించడానికిని వెదకడం

సంఘంలోని జనులు సేవచేయకుండడానికిగల అసలైన నిజమైన సమస్యలేవో సంఘ నాయకులు గుర్తించగలరు, అర్థం చేసికొనగలరు; అప్పుడు వారు సమస్యలకు పరిష్కారానికి కూడా ప్రయత్నించగలరు. కొన్ని సార్లు సంఘ సభ్యులు అంతకంటే ఎక్కువ చేయలేకపోవడానికి నమ్మదగిన కారణాలేమై యుంటాయో కూడా నాయకులు గుర్తించవలసియుంటుంది. ఆరాధన

కార్యక్రమం యొక్క హాజరును గూర్చి ఆలోచించు. వ్యాధిగ్రస్తులై యున్నందున కొందరు రాలేరు. రాత్రుల్లో కారు తోలడం కొందరికి కష్టం. సభ్యులెందుకు హాజరు కాలేక పోయారనడానికి యివ్వబడిన కారణాలన్నిటికి ఏకంగా ముద్దచేసి వాటిని “సాకులని” జ్ఞానవంతులైన నాయకులు ఆలోచింపరు.

సభ్యుల యొక్క నిజమైన సమస్యలను నాయకులు ఆలోచనలోనికి తీసికొని, పరిష్కారానికి తగిన విధంగా వారు ప్లాన్ చేసినట్లయితే, అలాటి ప్లాన్సుకు తగినట్టుగా మార్చుకోవాలనే ఉద్దేశాన్ని సభ్యులలో కలిగించే అవకాశం ఉంటుంది.

## అవసరాలని సభ్యులు భావించిన వాటిపై విన్నపాలు చేయడం

చివరిగా, సంఘం యొక్క పనిలోను, ఆరాధనలోను నమ్మకముగా ఉండేలా సభ్యులను సంఘ నాయకులు ప్రేమతో వెంటాడేటప్పుడు, ఎవరికి ఉద్దేశం కలిగించాలని వారు పాటుపడు తున్నారో, ఆ సభ్యులు అవసరముగా భావించుతున్న వాటిపై తమ విన్నపాలను ఆధారం చేసికోవాలి.[4]

జనులు క్రైస్తవులుగా మార్చబడడానికి గాని, లేక నిజమైన క్రైస్తవ జీవితం జీవించమనడానికి గాని, ఒకే రకమైన పంథాను బహు తరచుగా సంఘ నాయకులు ఉపయోగించ ప్రయత్నిస్తారు. అలా చేయడంవలన పరలోకం వెళ్లేలా వారికి సహాయ పడతారు; అలా చేయడంలో తప్పిపోతే, వారిని నరకానికి పంపుతారు. ఇలాటి తలంపు కలిగేలా విన్నపం చేయడంలో తప్పేమీ లేకపోయినా, ఒక దాన్ని యిది ముందుగా ఊహించున్నట్టు గ్రహించడం ప్రాముఖ్యం. అంటే, శ్రోత పరలోకానికి వెళ్లాలని, నరకం తప్పించుకోవాలని ఇంటరెస్టు కలిగియున్నాడు. అయితే అది నిజము కాక పోవచ్చు. గనుక వేరే విధమైన తలంపులను కలిగించడానికి అవకాశమేదైనా ఉందేమో పరీక్షించుదాం.

ఇతర ప్రజలకు ముందుగనే కలిగియున్న తలంపులతో తక్కిన ఉద్దేశాలు కలిగించేవి కలిసి ఉన్నాయి. పరలోకం వెళ్లడం, నరకం తప్పించుకొనడంలో వారు ఎక్కువ ఆసక్తి చూపవలసియుండగా, ప్రస్తుతం వారి దృష్టి వాటిమీద కేంద్రీకరించబడి యుండక పోవచ్చు. ఒక వేళ అదే వాస్తవమైయుంటే, వారి ప్రాధాన్యతలు మార్చబడేలా సంఘ నాయకులు వారికి సహాయం చేయాలి, అయితే అది అంత త్వరితంగా జరిగే పని కాదు. తమ అవసరతలుగా జనులు భావించే, వారి జాబితాలో ప్రధానంగా నేడు ఉన్నట్టుగా నేను నమ్మే కొన్ని అక్కరలు యిక్కడ యివ్వబడ్డాయి:

*ఆత్మ గౌరవం* – విలువగల జనులుగా తమ్మును భావించాలని ప్రజలు అనుకుంటారు.
*అంగీకారం* – విలువగల జనులుగా తమ్మును అంగీకరించి యితరులు తమ ఫీలింగ్సును స్థిరపరచాలని వారు కోరుకుంటారు.
*స్నేహం* – వారికి స్నేహితులు కావాలి.
*కుటుంబం* – ఆనందదాయకమైన విజయవంతమైన కుటుంబాలు వారికి కావాలి.
*సహాయం* – బాధింపబడే సమయాల్లో వారికి సహాయం కావాలి.
*విజయం* – వారు విజయవంతంగా ఉండగోరతారు.

ప్రజలకు ఏమి కావాలో నాయకులు అర్థం చేసికొన్నప్పుడు, నీతిగల వారి వాంఛ శ్రేష్ఠంగా

సంఘం ద్వారా తీర్చబడేలా నాయకులు సహాయపడాలి. రక్షింపబడడంలో, సంఘంలో నమ్మకంగా జీవించడం, పరలోకం వెళ్లడం అనే వాటిలో తమ సత్వరమైన వాంఛలు, అవసరతలు తీర్చబడతాయని నాయకులు వీరికి చూపగలుగుతారు.

ఉదాహరణకు: "ఏదో ఒకరై" యుండాలనే కోర్కె వారికి ఉన్నట్లయితే, అంటే, గౌరవం, అంతస్థు కావాలనే వాంఛ, దేవుని పిల్లలైయున్నారన్న దానికంటే హెచ్చయిన అంతస్థు యింకా ఏమి ఉండబోతుంది? (యోహాను 3:1, 2). ఉన్న ప్రతిదానిలో అతి శ్రేష్ఠమైనది తమ బిడ్డలకు కావాలని వారు తలంచినట్లయితే, వారి పిల్లలకు వారు యివ్వగల శ్రేష్ఠమైనది – క్రైస్తవ తల్లిదండ్రులు, మరియు సంఘ వాతావరణంలో పెరగడం అని మనం సూచించలేమా? ఒక వేళ్ల వారికి స్నేహితులే కావాలన్నారనుకో, ఒంటరిగా, పరాయిగా చూడబడ్డారనుకో, శ్రేష్ఠమైన స్నేహితులను, సంఘ సహవాసంకంటే మించిన దానిని వారు ఎక్కడ కనుగొనగలరు? మానవాళికి వారొకవేళ సేవ చేయాలనుకున్నారనుకో, సంఘం ద్వారా ఉన్న అవకాశాలను మనం వారికి తెలుప కూడదా? మహా గొప్ప పనిలో వారు భాగమై యుండ గోరినట్లయితే, క్రీస్తు ప్రభువు పనికంటే గొప్పది మరేముంది?

ఏదియెలాగున్న, కొన్నిసార్లు, అవసరమని వ్యక్తులు భావించేవి సంఘంలో తీర్చబడవు. అనీతికి సంబంధించిన వాంఛలు, కోర్కెలు అనే వాటిని ఎదుర్కోవలసి వచ్చినప్పుడు సంఘనాయకులు ఏమి చేయగలుగుతారు?

ఉదాహరణకు, కొందరి ప్రాథమిక వాంఛల్లో ఒకటి హద్దులేకుండ ధనార్జనం చేయడం – క్రైస్తవ విలువలకు అది వాస్తవంగా వ్యతిరేకమయ్యింది. అన్నిటికంటే, ఎక్కువగా డబ్బును సంపాదించాలని పాటుపడే వారికి సంఘ నాయకులు ఎలా విన్నవించుకోగలరు? మొదటిగా, ఉపదేశం ద్వారా, తమ గమ్యాలను మార్చుకోవలసిన అవసరతను చూప ప్రయత్నించాలి. రెండవది, ధనం ద్వారా తాము సంపాదించబోయేది నిజమైన భద్రత కాదని గ్రహించేలా వారికి సహాయం చేయాలి. మూడవది, వారు కోరుకునేది ఏదో దానిని నీతి మార్గాలలో వెదకునట్లు ప్రోత్సహించాలి. ఉదాహరణకు, డబ్బు గుర్తింపు తెస్తుంది. అయితే, ప్రభువు కొరకు బ్రతికే బ్రతుకు కూడా గుర్తింపును తెస్తుంది. యిది కేవలం యితరులనుండి మాత్రమే కాకుండ ప్రభువు వద్దనుండి కూడా ఆ గుర్తింపును తెస్తుంది. అది యిప్పటికి, నిత్యత్వానికి కూడా సరిపోతుంది అంటే డబ్బు తేగలిగిన ఏ గుర్తింపుకంటెను (డబ్బు) కొనగలిగిన దానికంటెను ఎక్కువైనది (ప్రభువుకొరకు బ్రతకడం) యిస్తుంది.

## ముగింపు

ఇతరులకు (బుద్ధిపుట్టించడంలో) ఉద్దేశం కలిగించడంలో సంఘ నాయకులు తీసికోవలసిన ప్రాముఖ్యమైన మెట్టు, "మా ప్రవర్తనను మార్చుకొనగోరడానికి జరిగిందేమి?" అని ఇతరుల స్థానంలో తమ్మును పెట్టుకొని ప్రశ్న వేసికోవాలి. ఆ ప్రశ్నకు వచ్చే జవాబులమీద వారి పద్ధతులు, విన్నపాలు ఆధారం చేసికోవాలి.

కార్యసాధనకు మనుష్యులను పురికొల్పడం న్యాయ సమ్మతమేనా? "కావున మేము ప్రభువు విషయమైన భయము నెరిగి మనుష్యులను ప్రేరేపించుచున్నాము" అని పౌలు అన్నాడు (2 కొరింథీ. 5:11). తాను ప్రేరేపించే శక్తి ఫిలేమోను పత్రికలో తేటబడుతుంది. తన

యొద్దనుండి పారిపోయిన బానిసయైన ఒనేసిమును అంగీకరించ వలసిందిగా పౌలు ఫిలేమోనును ప్రేరేపిస్తున్నాడు. ఫిలేమోను పారిపోయిన పిమ్మట పౌలుచే మార్చబడ్డాడు, ఇప్పుడు తిరిగి ఫిలేమోనును, కేవలం బానిసవలె కాకుండ, "ప్రియ సహోదరునివలె" అంగీకరించ వలసిందిగా పౌలు అతనిని విన్నవించుకొంటున్నాడు (16 వ.). పౌలు అంతకంటే యింకా ఎక్కువగా ఫిలేమోను యొద్దనుండి కోరుతున్నాడు. పౌలుకు సహాయపడునట్లు ఫిలేమోను ఒనేసిమును తిరిగి తన యొద్దకు పంపమన్నట్టున్నాడు. ఒనేసిముకు స్వతంత్రం యివ్వడం మంచిదని పౌలు ఫిలేమోనుకు సూచించినట్టున్నాడు (21 వ.).

తాను సలహాయిచ్చిన దానిని చేసేలా పౌలు ఫిలేమోనును ప్రేరేపించుతూ వెళ్లింది ఎలా?

అతడు ఫిలేమోనును మెచ్చుకున్నాడు (4–7 వచ.)  తాను ఎవరో, ఎమైయున్నాడన్న దాన్ని ఆధారం చేసికొని అతడు విన్నవించాడు – ఆజ్ఞాపించడానికి (పౌలు) అధికారం కలవాడే కాని విన్నవించ గోరుకున్నాడు (8, 9 వచ.) వృద్ధుడు (9 వ.), క్రీస్తుకొరకైన ఖైదీ, ఫిలేమోనుకు జతపనివాడు (17 వ.). ఒనేసిముతో తనకున్న క్రైస్తవ బాంధవ్యాన్ని గూర్చి అతడు ఫిలేమోనుకు వివరించాడు (10, 12, 13, 16, 17 వచ.). ఫిలేమోను యొక్క అతిశ్రేష్ఠమైన యింటరెస్టును గూర్చి కూడా పౌలు ఆలోచించాడు: ఒనేసిము ప్రయోజనకారి (11 వ.) ఒనేసిముతో ఫిలేమోనుకున్న సంబంధాన్ని గూర్చి పౌలు మాట్లాడాడు –  గతములో నిష్ప్రయోజకుడే, అయితే యిప్పుడు ప్రయోజకుడు (11 వ.); ఫిలేమోను స్థానంలో పౌలుకు సహాయం చేయగలవాడు (13 వ.) ఆ సంబంధం తాత్కాలికంగా తీర్చబడింది; కాని యిప్పుడు నిత్యముగా స్థాపించబడింది (15 వ.); గతంలో ఒక బానిస; ఇప్పుడైతే,  ప్రియ సహోదరుడు, ఫిలేమోను యింటివాడు (16 వ.). క్రీస్తు పనిని గూర్చి ఫిలేమోను యొక్క అక్కరను గూర్చి అతనికి విన్నవించాడు (13, 14 వచ.), పని విషయంలో తన వైఖరి. ఫిలేమోను యొక్క కార్యం బలవంతమైనదైనట్టు కాక, ఇష్ట పూర్వకమైనదైయున్నట్టు ఉండాలని పౌలు కోరాడు (14 వ.); "మేలైనదానిని" జరిగించాలనే తన స్వభావానికి అతడు విన్నవించాడు (8, 21 వచ.). పౌలు ఫిలేమోనుకు చేసిన దానికి అతడు కనుపరచిన కృతజ్ఞతకు అతడు అప్పీల్ చేశాడు (17–19 వచ.). పౌలుతో ఫిలేమోనుకున్న బాంధవ్యాన్ని గూర్చి అతడు మాట్లాడాడు (20 వ.). చివరిగా, ఫిలేమోను ఏమి చేయవలసియుందో దాన్ని అతడు నిజంగా జరిగిస్తాడనే నమ్మకాన్ని పౌలు వ్యక్తపరచాడు (21 వ.).

నేడు క్రైస్తవులను ప్రేరేపించాలని లేక బుద్ధిపుట్టించాలని కోరేవాడెవడైనా, ఫిలేమోను పత్రికలోని పౌలు యొక్క మాదిరిని అనుసరించవలసి యుంటుంది.

---

సూచనలు

[1]James E. Means, *Leadership in Christian Ministry* (Grand Rapids, Mich.; Baker House, 1989), 169-75. [2]Ibid., 175-80. [3]Ibid., 179. [4]See  George C. Hunter III, *The Contagious Congregation* (Nashville: Abingdon, 1979), 39ff. He says, "Begin With Human Motives," and goes on to show how Abraham Maslow's "Hierarchy of Human Motives" can be used in persuading people.